# స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి





**వాస్తవ నేస్తం,బజార్హత్నూర్:** మండలంలోని హార్కాయి, ధరంపురి, అనంతపూర్ గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామాలలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛదనం పచ్చదనం పై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించినా కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ హీరాలాల్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం పచ్చదనం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. ప్రతి ఇంట్లో మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. వారితోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నూర్ సింగ్, గ్రామ ప్రజలు, మహిళా సంఘం సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాత్లే శ్రీధర్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండలంలోని దుబార్ పేట్ గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్, ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులకు కాత్లే శ్రీధర్ పౌష్టిక ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి విక్రం, బిర్ధ్ గోండ్ కోశాధికారి పవన్ కుమార్, సకల కళ కార్యదర్శి ఆనంద్, దుబార్ పేట్ గ్రామ సెక్రెటరీ గంగారం, దత్తు, ఉపాధ్యాయులు కోసే రావు, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు




**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండలంలోని ఆడేగామ(కే) గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బర్కుంట సుభాష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేయగా హర్షం వ్యక్తం చేస్తూ సీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయమన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం ఫలించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బరుకుంట ఎర్రయ్య, నల్ల గంగన్న, శంకర్, ఆశన్న, దర్శనాల పోశెట్టి, ఏంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బరుకుంట గణేష్ మాదిగ, కాశిపాక ప్రశాంత్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# అడేగామ(కే) ప్రాజెక్ట్ కుడి కాలువ పనులు పూర్తి చేయాలని రైతుల రాస్తారోకో






### నష్టపరిహారం చెల్లించి కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండలంలోని అడేగామ(కే) ప్రాజెక్ట్ కుడి కాలువ పనులు పూర్తిచేసి వ్యవసాయానికి మూడు కాలాలపాటు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. గ్రామంలోని రైతులు, గ్రామ ప్రజలు ర్యాలీగా హనుమాన్ విగ్రహం వద్దకు చేరుకొని అడేగామ(కే) ప్రాజెక్ట్ కుడికాలువ పనులు పూర్తి చేయాలని, నష్టపరిహారం చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుండి ప్రాజెక్టులు పనులు పూర్తి అవ్వకపోవడంతో వ్యవసాయానికి మూడు కాలాలపాటు నీరు అందక రైతుల నష్టపోతున్నారని అన్నారు. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టు పనులు నేటికీ పూర్తిగా అవ్వలేదన్నారు. ప్రాజెక్టు కుడి కాలువ నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపారిహారం చెల్లించి కాలువ పనుల త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు ధర్నా నిర్వహించడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బద్దం రామచందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, రవీందర్ సింగ్, మహేందర్ రెడ్డి, కనుక గంగయ్య, నంద కిషోర్ సింగ్, గంగయ్య, వెంకటరమణారెడ్డి, తదితర గ్రామ రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం సభస్థలి సభాస్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్:** మండలంలోని పిప్పిరి గ్రామానికి తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క బుధవారం ప్రభుత్వం కార్యక్రమం అయిన పచ్చదనం -పరిశుభ్రత కార్యక్రమములో పాల్గొనుటకు వస్తున్న సంగతి విధితమే. అయితే ఈ సభ ప్రాంతంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం వచ్చి క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా భద్రత చర్యలు, సౌకర్యాలు ఏలా ఉన్నాయని అడిగి తెల్సుకున్నారు. మూడు గంటలు అక్కడే ఉండి పర్యవేక్షణ చేశారు. కలెక్టర్ వెంటఐ ఐటీడీఏపిఓ ఖుషబు గుప్త, అదనపు ఎస్పీ, స్థానిక తహసీల్దార్ శంకర్, కాంగ్రెస్ నాయకులు ఎంపీ నర్సయ్య, లక్ష్మరెడ్డి, పాండురంగ్, అధికారులు,తదితరులు ఉన్నారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయంతి వేడుకలు



**వాస్తవ నేస్తం,బజార్హత్నూర్:** మండలంలోని చందు నాయక్ తండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి భీంసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగుజాడలలో నడవాలని వారు సూచించారు. వారితో పాటు కారోభారీ సంతోష్, గ్రామపంచాయతీ సిబ్బంది జగదీష్, అజబ్ సింగ్, ప్రకాష్, ప్రవీణ్, సంతోష్, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

## వయనాడ్ సహాయక చర్యల్లో పాల్గొన్న ఆర్మీ జవాన్ కు సన్మానం



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** ఇటీవల కేరళలోని వయనాడ్ జిల్లాలో భారీ వర్షాలకు కొండ చరియలు గ్రామాలపై విరిగి పడగా వారిని రక్షించి,సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో చేపట్టిన సహాయక చర్యలో పాల్గొని అనేక మందిని కాపాడి తిరిగి సొంత గ్రామానికి వచ్చిన గుడిహత్నూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మోహితే సురేష్ ని మంగళవారం సామజిక సేవకులు రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటి వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు గ్రామ యువకులతో కలిసి సురేష్ ని అభిన%శీ%దించి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సత్యరాజ్ మాట్లడుతూ.. వయనాడ్ ఘోర ఘటనలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండ ప్రజలను రక్షిస్తూ, సురక్షిత ప్రాంతాలకు తరలించడంకోసం చురామల లో నదిపై తాత్కాలిక వంతెనను నిర్మించడంలో ఆర్మీ జవాన్ సురేష్ కీలకంగా వ్యవహరించడం అభినందనీయమని తమ గ్రామ ఆర్మీ జవాన్ గా గర్వించదగ్గ విషయమని సత్యరాజ్ అన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు హబీబ్ ఖాన్, ఓం కుమార్, రాహుల్, సుదాం,అశోక్,మిలింద్, గోవర్ధన్, పప్పు తదితరులు ఉన్నారు.

## ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**వాస్తవ నేస్తం,గూడిహత్నూర్:** ఈ నెల 9వ తేదిన నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మండలంలోని ప్రతి ఆదివాసి గూడాల్లో ఆకు పచ్చ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం గూడిహత్నూర్ మండల కేంద్రంలోని ఆదివాసి సేన క్యాంపు కార్యాలయంలో ఆదివాసి సేన మండల అధ్యక్షులు సేడ్మకి భీంరావ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన జిల్లా ముఖ్య సలహాదారులు ఉయిక లక్ష్మణ్, రాయి సెంటర్ సార్మేడి పేందోర్ జైరాం, ఆదివాసీ రైతు సేన తోడషం భూమ పటేల్,ఆదివాసి విద్యార్థి సేన జిల్లా కన్వీనర్ కుంరం చత్రుఘన్, ఆదివాసి సేన నాయకులు ఉయిక శ్యాంరావు, కుంరం రాందాస్, వేద్మ చంపత్ రావు, పెందోర్ గోంవిద్, కోట్నక గోవింద్, మడవి జంగు,మడవి వేంకటి, మానిక్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు అందరూ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భీమ్ రెడ్డి, కదం బాబారావ్, బీజేపీ నాయకులు జీవీ రమణ, నియోజకవర్గం మాజీ కన్వీనర్ సూర్యకాంత్ గీత్తే, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com